


# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 05 జూన్ 2026





### గోవిందా... గోవిందా...' నామస్మరణల మధ్య

# భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తజనం

● నారాయణవనంలో ఆధ్యాత్మిక వైభవం... దివ్య రథంపై కల్యాణ శ్రీనివాసుడు

తిరుపతి జూన్4 మనం న్యూస్: నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేతశ్రీకల్యాణవేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం ఉదయం నిర్వహించిన రథోత్సవం భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, భజనలు, వేదఘోషల మధ్య స్వామివారి రథయాత్ర సాగింది.ఉదయం 7.45 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు మహారథాన్ని అధిష్ఠించి నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల కీర్తనలు, నృత్యాలతో ఆలయపరిసరాలుమార్మోగిపోయాయి."గోవిందా... గోవిందా..." అనే భక్తినినాదాల మధ్య భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారి కటాక్షాన్ని పొందారు. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, దివ్యప్రబంధ పఠనం, శాత్తుమొర నిర్వహించి మహాహారతి సమర్పించారు.

**రథోత్సవం తెలిపే ఆధ్యాత్మిక సందేశం**

రథోత్సవం ఆత్మానాత్మ వివేకానికి ప్రతీకగా నిలుస్తుంది. శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, ఆత్మ రథికుడనే ఉన్నత తాత్త్విక భావనను ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 7 గంటలకు అశ్వవాహనసేవనిర్వహించనున్నారతొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి పల్లకీ ఉత్సవం, ఉదయం 9.15 గంటల నుండి చక్రస్నానం, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు, నాగరాజు, అర్చకులు, పోలీసులు, విజిలెన్స్ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా గిరిజనుల సమస్యలపై కలెక్టర్ కి సుబ్బయ్య వినతి.



శ్రీకాళహస్తి, జూన్ 04,మనం న్యూస్. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కి జిల్లా లోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య విన్నవించారు.గురువారం తిరుపతి కలెక్టరేట్ లో కలిసి తిరుపతి జిల్లాలో ఉన్నటువంటి గిరిజనలుకు ఉన్నత విద్య,ఆరోగ్యం, ప్రత్యేకమైన గురుకులాలపై వసతులు కల్పించాలని గిరిజన గురుకులాలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అలాగే గ్రామాలలో పట్టణాలలో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.వారికి తగిన సహాయం చేయాలని ప్రతి గిరిజన కాలనీలో మినీ అంగనవాడి కేంద్రాలుపెట్టాలని కలెక్టర్ వెంకటేశ్వరరావు ని సుబ్బయ్య కోరారు.

## ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థలకు రూ.150 కోట్లు విడుదల.

● ఏపీ సీడ్స్ విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ పెంచుతాం.

● వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం



నాయుడు.

శ్రీకాళహస్తి, జూన్ 04,మనం న్యూస్. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థలకు రూ.150 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు తెలిపారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో మంత్రి కి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి టి.యు.సి.సిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేవి.నరసింహామూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ను 1972 లో వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు సాంప్రదాయ విత్తనాలకు బదులుగా సేంద్రీయ వ్యవసాయ పద్ధతి ప్రవేశపెట్టే విధానంలో భాగంగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం విత్తనాభివృద్ధి నిమిత్తం ముఖ్య కేంద్రాల్లో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేల టన్నులు విత్తనాలు ఉత్పత్తి చేసే ప్రాసెసింగ్ యూనిట్లు, అధునాతన యంత్ర పరికరాలు వేలాది మంది కార్మికులు, అధికారులు ప్రభుత్వ యంత్రాంగం 2000 సంవత్సరం వరకు విశేష అభివృద్ధి జరిగినట్లు తెలిపారు.తరువాత సమస్యలు పరిష్కరానికి నోచుకోలేదు. టి,యు,సి,సి రాష్ట్ర బృందం టియుసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె,,వి, నరసింహమూర్తి, టి.యు.సి.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు యు, నాగేశ్వరరావు టి.యు సి.సి రాష్ట్ర కార్యదర్శి దొడ్ల గౌరీ, శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ టి యు సి సి అధ్యక్షులు ఎన్ ఈశ్వర్ రెడ్డి పి మునయ్య వరలక్ష్మి కార్పొరేషన్ శ్రీకాళహస్తి హమాలీ యూనియన్ నాయకులు తో కూడిన బృందం వ్యవసాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడుని, కార్పొరేషన్ అధికారులను, కార్మిక శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిలను పలు దఫాలు కలిసి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ సంస్థను నడిపించే విధంగా కార్పొరేషన్ సమస్యలను కార్మికుల సమస్యలను వివరించటంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి150 కోట్ల రూపాయలు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధికి, సంస్థలకు సంస్థలకు నిధులు మంజూరు చేశారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కు ప్రొడక్షన్ పెంచుతామని మంత్రి అచ్చం నాయుడు ప్రకటించడం పై హర్ష వ్యక్తం చేశారు.

### రేణిగుంట మండలంలో

# పండుగలా బడి పిలుస్తోంది కార్యక్రమం

● "కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య.. ప్రైవేట్ నుండి సర్కార్ బడులకు క్యూ కట్టిన విద్యార్థులు!".. "గ్లోబల్ లెవెల్‌కు రేణిగుంట విద్యార్థులు.. జపాన్ టూర్‌కు రేష్మ ఎంపికపై హర్షం!"..





రేణిగుంట మనం జూన్ 4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమం తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో జూన్ 4వ తేదీన అత్యంత వైభవంగా ప్రారంభమైంది. "ఆడనదే ఆట.. పాడనదే పాట" అన్న చందంగా, అంగరంగ వైభవంగా, ఒక విద్యా మహోత్సవంలా ఈ కార్యక్రమం జరిగింది. పండుగ వాతావరణాన్ని తలపించిన ఈ వేడుకలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో డీవైఈఓ ఇందిరా దేవి, ఎం.పి.డి.ఓ. రవిచంద్ర, పట్టణ ఎస్.ఐ. ధర్మారెడ్డి, మండల విద్యాశాఖాధికారి రంగనాథయ్య, పట్టణ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, క్లస్టర్ ఇన్‌చార్జ్ పుష్పనాథ్, ప్రజాప్రతినిధులు, మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మరియు పట్టణ ప్రెసిడెంట్ తమ ప్రసంగంలో... పాఠశాల విద్యాశాఖ మరియు ప్రభుత్వ బడుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను కొనియాడారు. నవతరం వైతాళికుడు, యువకుడు అయిన మన విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషిని వారు వేనోళ్ల శ్లాఘించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు, 11 ఉన్నత పాఠశాలల్లో టాప్ స్థానాల్లో నిలిచిన మొత్తం 38 మంది విద్యార్థులకు, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలందరికీ మెమొలు, సర్టిఫికెట్లు, శాలువాలు మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుత్తివారిపల్లికి చెందిన విద్యార్థిని జి. రేష్మ జపాన్ దేశ పర్యటనకు ఎంపిక కావడం అత్యంత హర్షనీయమని పేర్కొన్నారు. సభ అనంతరం 'బడి పిలుస్తోంది' ప్రచార రథం ముందు 'జయ జయ' ధ్వనాలతో, మేళతాళాల వైభవంతో భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా విద్యా పాలనా యంత్రాంగం, ఎం.పి.డి.ఓ., ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, పట్టణ ప్రజలు, మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి 'సమైక్య రథం'లా కదులుతూ ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం ద్వారా ప్రభుత్వ బడుల ప్రతిభను చాటిచెప్పారు. రేణిగుంట మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను మరియు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో కూడిన కరపత్రాలను ఈ సందర్భంగా అందరికీ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను గుర్తించిన పలువురు తల్లిదండ్రులు, ఈ కార్యక్రమ స్ఫూర్తితో ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 20 మంది పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడంతో ఈ విద్యా మహోత్సవం ఘనంగా

### చిత్తూరు పట్టణములోని భారీ చోరీ

## కేసును ఛేదించిన చిత్తూరు పోలీసులు



● 38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం, ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

● ముద్దాయిలపై కర్ణాటక పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, తిరుపతి ప్రాంతంలో 3 కేసులు కలవు.

చిత్తూరు జూన్ 4 మనం న్యూస్:చిత్తూరు పట్టణంలోని మిట్టూరు ప్రాంతంలో జరిగిన భారీ చోరీ కేసును చిత్తూరు పోలీసులు విజయవంతంగా ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.38 లక్షల విలువ గల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మిట్టూరు ప్రాంతానికి చెందిన ఎన్.పి. గౌతమ్ కిరణ్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. ఈ ఘటనపై చిత్తూరు I టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.61/2026, యు/ సెక్షన్.331(4), 305(a) BNS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పర్యవేక్షణలో, చిత్తూరు డీఎస్పీ జె. వెంకటనారాయణ ఆధ్వర్యంలో, చిత్తూరు టు టౌన్ సీఐ డి. నెట్టికంటయ్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పద్ధతుల్లో దర్యాప్తు నిర్వహించారు.నేరస్థలంలో లభించినసాక్ష్యాధారాలు, సాంకేతిక సమాచారం ఇతర ఆధారాల విశ్లేషణ ద్వారా తమిళనాడు రాష్ట్రానికి చెందిన

3లో



## సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన బొజ్జల బృందమ్మ.

శ్రీకాళహస్తి రూరల్, జూన్ 04,మనం న్యూస్.అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి మండలంలోని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బొజ్జల బృందమ్మ గురువారం నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు.శ్రీకాళహస్తి పట్టణం, రూరల్ మండలం లోని ఏడు మంది లబ్ధిదారులకు సంబంధించి మొత్తం రూ. 4,56,113విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోటీడీపీ పట్టణ అధ్యక్షుడు జి విజయకుమార్ నాయుడు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, కాసారం రమేష్, నాయకులు మహిళలు పాల్గొన్నారు.




## బి. ఎన్ కండ్రిగ లో వైస్సార్సీపీ నేతల వెన్నుపోటు నిరసన.

బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 04,మనం న్యూస్బి .ఎన్. కండ్రిగ మండలంలో గురువారం వైస్సార్ విగ్రహం వద్ద మండలి నాయకత్వంలో వెన్నుపోటు నిరసన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులైన కె. మణి నాయుడు నేతృత్వంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. నిరసన సందర్భంగా మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు మాట్లాడుతూ "ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసుకున్న కూటమి ప్రభుత్వంపై నిరసనలు సెగలు తగులుతున్నాయి, ఉద్యోగ హామీలను,సంక్షేమన్ని పక్కనపెడుతున్న చర్యలకు ప్రజలు కూటమి పై విసుగు చెందరన్నారు. కార్యక్రమం లో మణి నాయుడు తో పాటు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం,జిల్లా క్రియాసీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి,ఆర్ టి ఐ విభాగం రవి రెడ్డి,జిల్లా సోషల్

### రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న

# కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ఘన స్వాగతం





తిరుపతి, జూన్ 04 మనం న్యూస్ :కేంద్ర వాణిజ్య, పరిశ్రమ శాఖా మంత్రి పియూష్ గోయల్ కు రేణిగుంట విమానాశ్రయం లో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. రెండు రోజుల పాటు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి పీయూష్ గోయల్ తిరుపతి చేరుకుని తిరుమల వెళ్ళే మార్గంలో కుటుంబ సమేతంగా అలిపిరి టోల్ గేట్ వద్ద గల వరసిద్ధి వినాయక స్వామిని దర్శనం చేసుకొని అనంతరం తిరుమల కు బయలుదేరి వెళ్లారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి కేంద్ర మంత్రి కి రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్ సుబ్బారాయుడు, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఏఎస్పి రవి మనోహర్ ఆచారి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి రేణిగుంట తహసిల్దార్ శ్యాంప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు పుష్పగుచ్ఛాలతో కేంద్ర మంత్రి గారికి స్వాగతం పలికారు.అనంతరం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి పీయూష్ గోయల్



## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

తిరుమల, జూన్ 04,మనం న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ శ్రీ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు.తమ మనవరాలు చి. కుప్పాల దర్శన పేరుతో అందించిన ఈ విరాళానికి సంబంధించిన డీడీని తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి గురువారం సమర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఈవో దర్శనను ఆశీర్వదించి, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించిన కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు.టీటీడీ చేపడుతున్న వైద్య, మానవతా సేవలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మరెందరికో ప్రాణదానంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు




జూన్ 4 మనం శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి-శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణామూర్తి స్వామి వారికి గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకముల అనంతరం పసుపు చందనతో కలిపిన లేపనము దిగారు సుగంధ పరిమళాలు వెళ్లే పుష్పహారాలు అలంకరించి హారతులు, అలంకారం, ధూప దీప నైవేద్యములను దక్షిణామూర్తికి సమర్పించారు ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ పిఆర్ఓ ఇతర సిబ్బంది భక్తులు పాల్గొన్నారుసదరు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయకుని ఆలయంలో సంకటహర చతుర్ధి పూజలు



జూన్ 4 మనం శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న వినాయక స్వామి ఆలయంలో గురువారం ఉదయం సంకటహర చతుర్థి సందర్భంగా వినాయక స్వామికి ప్రత్యేక అభిషేకములు పూజలు అలంకరణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు హాజరయ్యారు అర్చకులు వీడికి భగవంతుని ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు

## రామభద్రపురంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ గొల్ల హరి ప్రసాద్ చౌదరి



గుడిపాల జూన్ 4 మనం న్యూస్ఫ నేడు రామభద్రాపురం గ్రామ పంచాయతీ నందు గల ఉపాధి హామీ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన గుడిపాల ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి లో పనులు పారదర్శకంగా నడుస్తున్నాయా , పని చేస్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు మష్టర్ వివరాలను పరిశీలించారు కూలీలకు వాటర్ బాటిల్ , మజ్జిగ అందచేశారు కేంద్ర కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వలసల లేకుండా వారి వారి జీవన ప్రమాణాలు మెరుగు పడేలా ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలుస్తుండటంతో కొంతమేరకు కూలీలు లాభం చెందుతున్నారని తెలిపారు పని దినాలను కూడా పెంచారని తెలిపారు , ఆరోగ్య దృష్ట్యా వేసవికాలంలో మీరు ఎక్కువగా మంచి నీళ్లు , మజ్జిగ , నిమ్మరసం తీసుకోవాలని కోరారు , కూలీలకు పనిముట్లు అడిగారు త్వరలో మీకు అందేలా చూస్తామని తెలిపారు ....ఈ సందర్భంగా ఉపాది పథకం అమలు వల్ల మా కుటుంబాలు బాగుపడ్డాయని కూలీలు హర్షం వ్యక్తం చేశారు వారికి కావాల్సిన పనిముట్లు ప్రభుత్వం అందిచాలని కోరగా ఎమ్మెల్యే గారికి మరియు అధికారుల దృష్టి కి తీసుకెళ్లి అందేలా చేస్తామని తెలిపారు కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జయప్రకాష్ , కూలీలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి రూ 35వేలు అందజేత




జూన్ 4, మనం శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం కొనతనేరి పంచాయతీ గుర్రప్పనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన సింగమాల గురవయ్యకు మంజూరైన రూ.35 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గురువారం లబ్ధిదారునికి అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి మురళి నాయుడు, కాసరం భాస్కర్ నాయుడు,

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల సందర్భంగా మహాధర్నా

- ఆనాడు పదవీ కాంక్ష కోసం వెన్నుపోటుతో ఎన్టీఆర్ ను బలి తీసుకున్నాడు చంద్రబాబు నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను హామీలతో చంద్రబాబు గెలుపు కోసం వెన్నుపోటు పొడిచాడు



చిత్తూరు జిల్లా : గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం, ఎస్ఆర్ పురం మండలల్లో చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నమాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త కృపాలక్ష్మిప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు తాను అండగా ఉంటా .... మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, సమన్వయకర్త కృపాలక్ష్మి ఖనిజ సంపదలతో పుష్కలంగా ఉన్న గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని.... ఆ ఖనిజ సంపదను పూర్తిగా కొల్లగొట్టిన కూటమి నాయకులు చెట్లతో కలకలాడిన అడవులు... నేడు ఎడారిని తలపిస్తున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో అవినీతి తారాస్థాయికి చేరుకున్నాయి. గతంలో అనేకమంది ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, స్పీకర్ గా పని చేసిన వారు ఎవరు కూడా ఇలాంటి సాహసానికి ఓడి కట్టలేదు . నేడు ఎక్కడ చూసినా మన ఖనిజ సంపదను తమిళనాడుకు తరలించి కోట్లును ఆర్జిస్తున్నారు. సంబంధిత విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెవెన్యూ యంత్రాంగానికి ఎన్నిసార్లు విన్నవించిన ప్రయోజనం శూన్యం. అందరూ ఒకటయ్యారు... ఖనిజ సంపదను దోచుకుంటున్నారు... ఎక్కడెక్కడ దోచుకున్నారు అక్కడికి నేనే వెళ్తా... ప్రతి దోపిడీని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించి ప్రజలకు చూపిస్తా... కచ్చితంగా రానున్న జగనన్న ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదిలి ప్రసక్తే లేదు అన్యాయాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అటెంప్ట్ మర్డర్... కేసులు నమోదు చేస్తున్నారు... ప్రతి పోలీస్ స్టేషను సందర్శిస్తా ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రజల బాగు కోసం ఎంత దూరమైనా పోరాటం చేస్తా.... ఎన్ని కేసులు పెట్టుకుంటారు పెట్టుకోండి.

# సుపరిపాలనకు రెండేళ్లు

- సంక్షేమం – అభివృద్ధి సమన్వయంతో ముందడుగు
- కూడు గుడ్డ నీడ నినాదంతోనే ముందడుగు
- మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు



రామకుప్పం, జూన్ 4, (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాలనా విజయాలను ప్రజల ముందుకు తీసుకు రావడం ఆనందంగా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక, పరిపాలనా సవాళ్లను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పథకాల ద్వారా భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందించిందని, విద్యార్థుల కోసం విద్యా సహాయ పథకాలు అమలు చేస్తూ కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించే చర్యలు చేపట్టడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత లక్ష్యంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి ప్రతి కుటుంబానికి నెలవారీ ఆదా కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తక్కువ ధరలకు నిత్యావసర సరుకుల సరఫరా వంటి కార్యక్రమాలు అమలు చేశారన్నారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ నియామకాలు, ఉద్యోగాల భర్తీ ప్రక్రియలను వేగవంతం చేసి నిరుద్యోగుల నిరాశలను తొలగించి వారిలో నమ్మకాన్ని పెంచడంతో పాటు ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిల చెల్లింపుల ద్వారా వారిలో విశ్వాసాన్ని పెంచినట్లు వెల్లడించారు. మౌలిక సదుపాయాల రంగంలో రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులకు వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం, అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేయడం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, విమానాశ్రయ విస్తరణ చర్యలు చేపట్టడం వంటి అంశాలను ప్రధాన విజయాలుగా ఉదాహరించారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కొత్త విధానాలు అమలు చేసి, విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. వివిధ పారిశ్రామిక ఒప్పందాల ద్వారా భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. నూతన పరిశ్రమలు ప్రారంభించడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమమవుతుందన్నారు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్ల వంటి ఆధునిక రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది. డిజిటల్ పాలనకు ప్రాధాన్యం ఇస్తూ వాట్సాప్ ఆధారిత ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రజలకు భయపయాసాల నుండి విముక్తి కల్పించినట్టు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టి అక్రమ కార్యకలాపాల నియంత్రణపై దృష్టి సారించి, అక్రమాలను అదుపు చేసి, శాంతిభద్రతల పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకురావడం జరిగిందన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్ల పాలనపై ప్రభుత్వ తీవ్రను ఎండగట్టారు. చట్టవ్యవస్థ బలహీనపడడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిలిచిపోవడం, పెట్టుబడులు రాష్ట్రాన్ని వీడడం, యువత ఉపాధి అవకాశాలను కోల్పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపు, రైతు సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు కూడా గత పాలనలో కనిపించాయని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు స్వీకరించిన రెండేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం, నిరుద్యోగ నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలను పూర్తిచేసి వాటి ప్రయోజనాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించడానికి మరికొంత సమయం పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం తరఫున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా టిడిపి కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## జలదార...జలహారతితోనే సాగునీటి కాలువలు, చెరువులు,

- ఎంపీడీవో పులి రాంసింగ్
- ఊపందుకున్న జల ధార.... జల హారతి పనులు
- ఫీడర్ ఛానల్ పనులను పరిశీలన.రామచంద్రపురం



జలదార...జలహారతితోనే సాగునీటి కాలువలు, చెరువులు, అభివృద్ధి చెందుతాయని తద్వారా భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుంది, వ్యవసాయానికి సాగునీటిని అందించవచ్చని ఎంపీడీవో పులిరాం సింగ్ అన్నారు. గురువారం మండలంలోని సి రామాపురం సమీపంలో ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులను ఎంపీడీవో పులిరాం సింగ్, ఏపీవో సుజాతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలధార... జల హారతి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని కోరారు. మండలంలో జలధార... జలహారతి పథకం ద్వారా గుర్తించిన 54 పనులకు ప్రభుత్వం రూ. 1.37 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. వంద రోజులలో జలధార జల హారతి పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీవో సుజాత మాట్లాడుతూ జలదార ...జల హారతి పనుల ద్వారా భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. జలధార జల హారతి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. అనంతరం ఫీడర్ ఛానల్ పూడికతీత పనులకు హాజరైన కార్మికుల మస్టర్ను పరిశీలించారు. జలధార....జలహారతి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

## "ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా "చంద్రన్న"(రామరాజ్య) పాలనకు రెండు సంవత్సరాలు

- రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్:
- గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి ప్రెస్ క్లబ్ జూన్4 మనం న్యూస్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పూర్తి కాలంలో అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొంది, ప్రజలకు ప్రజా రంజక పాలనను అందిస్తున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా తిరుపతిలో ఆధ్యాత్మిక మౌలిక సదుపాయాల రూపకల్పనకై ప్రత్యేక శ్రద్ధ వహించడం,తిరుమలలో నాణ్యతను పెంచడానికి అధునాతన లేబరేటరీని ఏర్పాటు చేయడం, నెయ్యి, ఇతర దినుసుల కల్తీ ని పూర్తిగా అరికట్టడం, క్యూలైన్లు గదుల కేటాయింపుల్లో దళారీ వ్యవస్థను పూర్తిగానిర్మూలించడంలో ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకున్నదని తెలిపారు.తిరుపతి నగరంలో నిలిచిపోయిన స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం,చంద్రగిరి కోట,తలకోన, హార్సిలీ హిల్స్, కాణిపాకం,శ్రీ కాళహస్తి, క్షేత్రాలను కలుపుతూ ప్రత్యేక సర్క్యూట్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు.రేణిగుంట సమీపంలోని ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్, మొబైల్ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ కంపెనీలను విస్తరించడం వలన యువతకు సుమారు 15,000 ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.శ్రీ సిటీ పారిశ్రామిక ప్రాంతానికి కొత్త అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే విధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పాడి రైతుల ఆర్థిక పురోభివృద్ధి కోసం చిత్తూరు సహకార డైరీ ని ఆధునిక సాంకేతికతతో పాటు పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రంగా బలోపేతం చేశారన్నారు. పరమట ప్రాంతాలైన మదనపల్లి,పుంగనూరు, తంబళ్లపల్లి ,కుప్పంనియోజకవర్గాలకు త్రాగునీరు,సాగునీరు అందించే హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను వేగువంతం చేసి చెరువులను నీరు నింపే ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. చిత్తూరు జిల్లాలో విస్తారంగా పండే మామిడి,టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రాసెసింగ్ పరిశ్రమలకు రాయితీలు ప్రకటించి,దళారీ వ్యవస్థను అరికట్టా మని తెలిపారు. తిరుపతిలో ఉన్న ఐఐటి, ఐఐఎస్ఇఆర్ వంటి జాతీయ విద్యా సంస్థల శాశ్వత క్యాంపస్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశోధనలకు స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేశామన్నారు.రాయలసీమ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రిగా ఉన్న రుయా హాస్పిటల్, స్విమ్స్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు పెంచి క్యాన్సర్ కేర్ సెంటర్ ను మరింతబలోపేతంచేశామన్నారు. చిత్తూరు,తిరుపతి జిల్లాల పరిధిలోని గ్రామపంచాయతీలలో రోడ్ల నిర్మాణం, మురుగు కాలువలు మరియు వైకుంఠధామాల నిర్మాణం చేపట్టామని అన్నారు.కుప్పం నియోజకవర్గంలో మోడల్ విలేజ్ స్కీం కింద అంతర్గత రోడ్లు,24 గంటల త్రాగునీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసి,కుప్పం ఎయిర్పోర్ట్ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు జిల్లాలోని సుమారు ఆరు లక్షల మంది వృద్ధులు,వికలాంగులు, వితంతువులకు,ప్రతినెల 4,000 చొప్పున ఒకటో తేదీన ఇంటి వద్దనే అందజేస్తున్నామనిపేర్కొన్నారు.ఉచిత ఎల్పిజి సిలిండర్ల పంపిణీ ద్వారా జిల్లాలోని గ్రామీణ మహిళలకు పెద్ద ఉపశమనంలభించిందన్నారు.తిరుపతి, చిత్తూరు జిల్లాల నుండి నడిచే ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని,భక్తుల రద్దీ ఎక్కువ ఉండే తిరుపతి రీజియన్ లో ఈ పథకం మహిళా భక్తులకు ఎంతో మేలు చేకూరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల అవసరాల అనుగుణంగా పథకాలు రూపొందించి, ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం పని చేసే విధంగా పాలన సాగుతుందని రాష్ట్ర

## ఘనంగా లయన్ గంగారి రమేష్ 50వ జన్మదిన వేడుకలు...



రేణిగుంట మనం జూన్ 4. రేణిగుంట జంక్షన్ లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ గంగారి రమేష్ 50వ పుట్టినరోజు వేడుకలు స్థానికంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రేణిగుంట జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జూలియన్ రాజు ఆధ్వర్యంలో రమేష్ చేత కేక్ కట్ చేయించి, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ జూలియన్ రాజు మాట్లాడుతూ.. లయన్ గంగారి రమేష్‌కు ఆ భగవంతుడు నిండు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఆయన పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకల్లో రేణిగుంట మాజీ సర్పంచ్ నాగేశం, ఎంపీటీసీ ఆనంద్, కో-ఆప్షన్ సభ్యులు హసన్ సాహెబ్ లతో పాటు పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని లయన్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు


# చంద్రబాబు పాలనలో దళితులకు న్యాయం జరిగేనా



చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి శంకర్ గారు మాట్లాడుతూ...దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అనేక శాఖలు, మంత్రిత్వ శాఖలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షలాది ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని అన్నారు. 1991 నుండి అమలులోకి వచ్చిన గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ (LPG) విధానాల కారణంగా రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఇతర సామాజిక వర్గాల యువత తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేయకుండా మ్యాన్‌పవర్ ఏజెన్సీలు, అవుట్‌సోర్సింగ్ విధానాల ద్వారా ఉద్యోగాలను నిర్వహించడం వల్ల చదువుకున్న యువతకు ఉద్యోగ భద్రత లేకుండా తాత్కాలిక ఉపాధి మాత్రమే లభిస్తోందని తెలిపారు. ఈ సమస్య కేవలం ఎస్సీ, ఎస్టీలకే పరిమితం కాదని, అన్ని సామాజిక వర్గాల పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోతూ, కొందరు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మన పిల్లలకు చదువుకు తగిన ఉద్యోగాలు రాకపోవడానికి మనలో ఐక్యత లేకపోవడం, అలాగే పాలకులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం కూడా ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ఉదాహరణకు తిరుమల తిరుపతి దేవస్థానంలో వేలాది మంది మ్యాన్‌పవర్ ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్నారని, ఆ ఉద్యోగాలను శాశ్వత పోస్టులుగా భర్తీ చేస్తే వేలాది కుటుంబాలకు స్థిరమైన జీవనం లభిస్తుందని తెలిపారు. అలాగే అన్ని సామాజిక వర్గాల వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సామాజిక న్యాయం కోసం సాధించిన రిజర్వేషన్ వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్‌సోర్సింగ్, మ్యాన్‌పవర్ ఏజెన్సీలు, ప్రైవేటీకరణ విధానాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య తగ్గిపోవడంతో దళితులు, గిరిజనులు మరియు ఇతర వెనుకబడిన వర్గాల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన అవకాశాలు క్రమంగా దూరమవుతున్నాయని అన్నారు.ఈ పరిస్థితులపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఏకమై మరో బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ మరియు భావితరాల భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న శాశ్వత ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మ్యాన్‌పవర్, అవుట్‌సోర్సింగ్ విధానాలను తగ్గించి ఉద్యోగ భద్రత కలిగిన శాశ్వత నియామకాలను చేపట్టాలని కోరారు.మన పిల్లల భవిష్యత్తు కోసం, చదువుకు తగిన ఉద్యోగాల కోసం, సామాజిక న్యాయం కోసం అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని హృదయపూర్వకంగా కోరారు. "మన పిల్లల భవిష్యత్తు కోసం – శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాల కోసం – సామాజిక న్యాయం కోసం – ఐక్యంగా పోరాడుదాం!"

# పూతలపట్టుజడ్పీ హైస్కూల్ నందు వంటల పోటీలు






పూతలపట్టు జూన్ 4 మనం న్యూస్ :పూతలపట్టు మండలంలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం లో వంటలు చేసే మహిళలకు గురువారం పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు వంటలు పోటీలు నిర్వహించారు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో వంటలు చేసే మహిళా కార్మికులు మండల స్థాయిలో51 పాఠశాలల నుండి వచ్చిన వంట చేసేమహిళలకు శిక్షణ కార్యక్రమం విద్యాశాఖ అధికారి వాసుదేవన్ మధుసూదన్ రెడ్డి 2 వారికి వంటలపై శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నాణ్యతగా ఉండాలని మెనూ ప్రకారం పిల్లలకు వండి పెట్టాలని ఆయన సూచించారు వంటలు చేసేముందు పరిశుభ్రత పాటించాలని స్కూల్ నందు భోజనాలు శుభ్రంగా రుచికరంగా వండిపిల్లలకు పెట్టలన్నారు పిల్లలు ఇంటి నుంచి భోజనం తెచ్చుకోకుండా మీరు వండిన రుచికరమైనభోజనాన్ని స్కూల్ నందు తినాలి అని అన్నారు ఎంత రుచిగా వండుతారో అంత పిల్లల తింటారన్నారు పిల్లలు బయటనుంచి తెచ్చుకోకుండా స్కూలు భోజనమే తిని చక్కగా చదువుకోవడం జరుగుతుందని అన్నారు తప్పనిసరిగా భోజనాలు రుచికరంగా వండి పిల్లలకు వడ్డించాలన్నారు పప్పు రసం మజ్జిగ ఆకుకూరలు వేపుడు వంటివి పలుచగా ఉంటే దానిపై చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం మండల స్థాయి మహిళలు ఒక్కొక్కరు ఒక రకమైన సాంబారు, రసం ,పప్పు , ఆకుకూరలు,పొంగల్, బెల్లం అన్నం, పెరుగన్నం పులిహోర వంటి ఆహారాలను వండి స్కూల్ నందు స్టాల్ నందుఏర్పాటు చేశారు ఆ స్టాల్ నందు ఆ స్టాల్ లో ఉన్న వంటలను విద్యాశాఖ అధికారులు రుచి చూసి అందరూ చక్కగా వండారని ఆనందం వ్యక్తం చేశారు అనంతరం అందులో రుచికరమైన వంటవండిన వారికి బహుమతి ప్రధానం చేశారు

### సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు

# మంచి ఫలితాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్, 4 మనం న్యూస్: సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చే విధంగా వసతి సంక్షేమ అధికారులు కృషి చేయాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో ఎస్ఎస్ సి ఫలితాలు, వసతి గృహాల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.కె రబ్బానీ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక అధికారుల ద్వారా మరింత విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల నిర్వహణ మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు పరిశుభ్రత, మౌలిక వసతులు, వార్డెన్/హాస్టల్ సంక్షేమ అధికారుల పనితీరు, స్టడీ అవర్స్ నిర్వహణ, యోగా, క్రమశిక్షణ, విద్యా సంబంధిత అంశాలు, అలాగే మద్యం,మత్తు పదార్థాల వినియోగ నియంత్రణ వంటి ప్రమాణాల ఆధారంగా వసతి గృహాలను ఎబిసిడి కేటగిరీలుగా వర్గీకరించనున్నట్లు సూచించారు.

ఈ వర్గీకరణ విధానాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరమైన 2026-27కు సంబంధించి జూన్, 2026 నెల నుండి అమలులోకి తీసుకువచ్చి, ఆయా వసతి గృహాల పనితీరును నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే మూడు నెలల అనంతరం మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి, అప్పటికీ పనితీరులో ఆశించిన మేరకు మెరుగుదల కనిపించని లేదా తనిఖీలలో తిరిగి లోపాలు గుర్తించబడిన వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు విద్యార్థుల విద్యా ఫలితాల మెరుగుదల, క్రమశిక్షణ, పరిశుభ్రత, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వసతి గృహాలను ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.చిత్తూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 49 సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తూ విద్యనభ్యసించిన విద్యార్థుల ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలు–2026 మంచి ఫలితాలు వచ్చాయి.జిల్లా సగటు ఉత్తీర్ణత శాతం కంటే తక్కువ ఫలితాలు సాధించిన 15

## పీఈఎస్ మెడికల్ కాలేజ్, కుప్పం-
# రీసెర్చ్ మెథడాలజీ వర్క్ షాప్2026 ప్రారంభం






కుప్పం జూన్4 మనం న్యూస్: పీజీ విద్యార్థులు మరియు వైద్య అధ్యాపకుల్లో పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం,శాస్త్రీయ పరిశోధన సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పీఈఎస్ మెడికల్ కాలేజ్,కుప్పంలో రీసెర్చ్ మెథడాలజీ వర్క్ షాప్2026ను 04 జూన్ 2026న ఘనంగా ప్రారంభించారు.ఈ వర్క్ షాప్ హాజరయ్యే రిజిస్టర్డ్ మెడికల్ Practitioners ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఏ పి ఎం సి 6 క్రెడిట్ గంటలు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ తరఫున నామినేట్ చేయబడిన డా. ప్రభాకర్ మద్దూర్, ఏపీఎం సిఅబ్జర్వర్గా కార్యక్రమానికి హాజరై వర్క్ షాప్ నిర్వహణను పరిశీలించారు.కార్యక్రమంలో డా. సుబ్రమణ్య ఎన్. కె.,మెడికల్ సుపరింటెండెంట్,డా.వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలి,వైస్ ప్రిన్సిపల్ ,డా. అనిల్ కుమార్ టి, అడ్మిన్, డా. చిత్ర నాగరాజ్, ప్రొఫెసర్HoD, Community Medicine,, డా. ప్రవీణ్ కుమార్ బి.ఏ., Prfoessor Community Medicine మరియుIMR & IC నోడల్ ఆఫీసర్, డా. ఎం. అభిరామి, Pricnipal, Nursing College మరియు డా. బిజేష్కుమార్ బి., Principal, Physiotherapy Colelge పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన డా. ప్రభాకర్ మద్దూర్, పరిశోధనకు ప్రాధాన్యతనిస్తూ ఈ వు నిర్వహించిన పీఈఎస్ఐఎంఎస్ఆర్ యాజమాన్యాన్ని అభినందించారు. వైద్య శాస్త్రంమరియు ఆరోగ్య సేవల అభివృద్ధికి నైతిక విలువలతో కూడిన నాణ్యమైన పరిశోధన ఎంతోఅవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ లో వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు మరియు పీజీ విద్యార్థులు ఉత్సాహంగాపాల్గొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో పరిశోధన రూపకల్పన (ResearchDesign), ప్రోటోకాల్ అభివృద్ధి, సాహిత్య సమీక్ష (Literature Review), బయోస్టాటిస్టిక్స్, పరిశోధననైతికత, శాస్త్రీయ రచన, ప్రచురణ ప్రక్రియలు మరియు నాణ్యమైన పరిశోధన నిర్వహణకుసంబంధించిన ఇతర అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు, సమూహ చర్చలు మరియుప్రాయోగిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.డా. రూపా సురేష్, అసోసియేట్ మెడికల్ డైరెక్టర్, మరియు డా. హెచ్.ఆర్. కృష్ణారావు, డీన్ &ప్రిన్సిపల్, ఈ వర్క్ షాప్ విజయవంతంగానిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్మెడికల్ కౌన్సిల్, అబ్జర్వర్, వనరుల వ్యక్తులు, నిర్వహణ కమిటీ సభ్యులు మరియు పాల్గొన్నఅందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ వర్క్ షాప్ ద్వారా ఆరోగ్య రంగ నిపుణులు పరిశోధన సామర్థ్యాలు మరింత మెరుగుపడి,సాక్ష్యాధార ఆధారిత వైద్యం (Evidence-Based Medicine), వైద్య ఆవిష్కరణలు మరియు నాణ్యమైన ఆరోగ్య సేవల అభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం

## చిత్తూరు పట్టణములోని భారీ చోరీ కేసును ఛేదించిన చిత్తూరు పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్రాష్ట్ర దొంగలైన పెరుమాళ్లు కృష్ణ @ పి. కృష్ణ,అతని కుమారుడు కృష్ణ సంతోష్ కుమార్ ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు గురువారం చిత్తూరు పట్టణంలోని కట్టమంచి ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగింది.విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించగా, వారి వద్ద నుండి సుమారు రూ.28 లక్షల విలువైన 186 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 లక్షల విలువైన 3.75 కిలోల వెండి వస్తువులనుస్వాధీనంచేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ సుమారు రూ.38 లక్షలుగా నిర్ధారించబడింది.దర్యాప్తులో నిందితులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. వీరిపై కర్ణాటక రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి ప్రాంతంలో 3 కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 20 కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అధిక మొత్తంలో బంగారు,వెండి ఆభరణాలను ఇంట్లో నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. నివాస గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి(లాక్ హౌస్ మానిటరింగ సిస్టమ్)సేవలనువినియోగించు కోవాలన్నారు.అత్యవసర సమాచారం కోసం 112 లేదా చిత్తూరుపోలీసు వాట్సాప్ నంబర్ 9440900005నుసంప్రదించాలన్నారు. ఎ-1: పెరుమాళ్లు




## తుడా చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమల కర్ణాటక గెస్ట్ హౌస్ ఉద్యోగులు

● కర్ణాటక గెస్ట్ హౌస్ సముదాయాలకు గౌరవాధ్యక్షులుగా ఉండాలని విజ్ఞప్తి

తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కర్ణాటక కళ్యాణ మండపాల సముదాయాలకు చెందిన ఉద్యోగస్తులు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా|| డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నాయకులు శ్రీ కిరణ్ రాయల్ గారితో కలిసి వెళ్లిన ఉద్యోగులు, తుడా చైర్మన్ గారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కళ్యాణ మండపాలకు సంబంధించిన ఉద్యోగస్తుల నివాస సముదాయాలకు, ఉద్యోగ సంఘానికి గౌరవాధ్యక్షులుగా వ్యవహరించాలని డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని వారు కోరారు. తమకు అండగా ఉంటూ, ఉద్యోగుల సంక్షేమానికి మరియు తమ సముదాయం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్ రాయల్ గారితో పాటు, కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కళ్యాణ మండపాల ఉద్యోగస్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐయన్టియుసిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులగా షేక్ బోదేషావలి.





పీలేరు జూన్4 మనం న్యూస్:ఐయన్టియు సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలుగా పీలేరుకు చెందిన ఆటో యూనియన్ నాయకులు షేక్ బోదేషా వల్లి గురువారం శ్రమశక్తి అవార్డు గ్రహీత మురళి ధర్ అభినందనసభలో రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్, జనరల్ సెక్రటరీ రాఘవ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు రత్నకుమార్ చేతులు మీదగా నియామక పత్రాని అందుకున్నారు.ఈ సందర్భంగా షేక్ బోదేషా మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారుకులైన అందరికి పేరు పేరున ధన్యవాదములు అంటూ నాపరిధిలో ఆటో యూనియన్ నాయకులు కు అందుబాటులో వుంటూ వారి సమస్య లను పరిష్కారం చూపెందుకు సంస్థ నాయుకులుతో కలిసి అలుపెరుగనిపోరాటం చేస్తానని తెలిపారు. బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.నియామకపత్రం అందుకున్న బోదేషా వలిని మురళీధర్, శ్రీనివాసులు, నిఖిల్, మురుగేష్ గజమాలతో సత్కరించి దుశాలువాకప్పి దేవుని ప్రతిమను బహుకరించి అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోఆటో నాయకులు సురేష్ బాబు హరినాథ్, సుబ్బు, సురేష్, వేణు గోపాల్, ముబారక్, వెంకటరమణ మస్తానీ, గణేష్, జాపర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడిపాలలో రెవెన్యూ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం



గుడిపాల జూలై 4 మనం న్యూ స్: రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలను తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఒక నెల.. ఒక నియోజకవర్గం.. నాలుగు పర్యట నలు" కార్యక్రమంలో భాగంగా 05.06.2026 తేదీన (శుక్రవారం) గుడిపాల మండల కేంద్రంలో ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. గుడిపాల ఉన్నత పాఠశాల పక్కన నిర్వహించే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉన్నతాధికారులు పాల్గొంటారని, భూ సంబంధిత సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బి సి లు ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి ..!అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

చిన్నగొట్టిగల్లు జూన్ 4 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని , బి.సి వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి కోరారు. గురువారం భాకరాపేట స్థానిక విలేకర్ల సమావేశంలో టిడిపి మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ సెలూన్ షాప్ కలిగిన నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు, లాండ్రీ షాప్ ఉన్న రజకులకు 150, స్వర్ణకారుల షాపుల ఉన్నవారికి 100, లేబర్ డిపార్ట్మెంట్ జారీ చేసిన సర్టిఫికెట్ కలిగిన పేదరిక రేఖకు దిగువనున్న ఎం.బీసీలకు 100 యూనిట్ల విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నాయి బ్రాహ్మణ రజక స్వర్ణకారులు మరియు ఎంబిసీ వర్గాలవారు రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్,క్యాస్ట్ సర్టిఫికెట్ విద్యుత్ బిల్లులు తో సంబంధిత శాఖ అధికారులు ను సంప్రదించాలని తెలిపారు. బీసీ వర్గాల వారి అభివృద్ధి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.ప్రజా తీర్పు తో చంద్రగిరి నియోజకవర్గంలో 43,852 ఓట్లు మెజారిటీని సాధించిన ఎమ్మెల్యే పులివర్తి నాని రెండేళ్ల కాలంలో ఎన్నో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానిదే అని అన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖ సినీ నటి జాన్వీ కపూర్



తిరుమల,జూన్ 04,మనం న్యూస్:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం ప్రముఖ బాలీవుడ్ సినీ నటి జాన్వీ కపూర్ సీనియర్ నటి మహేశ్వరి తో కలసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వైకుంఠం క్యూ కాంప్లెక్సు నుండి ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న వీరికి తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా తిరుపతి దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.దర్శనం అనంతరం ఆలయం వెలుపల తనను కలిసిన పత్రికా ప్రతినిధులతో జాన్వి కపూర్ మాట్లాడుతూ గురువారం అలిపిరి మెట్ల మార్గంలో నడుచుకుంటూ తిరుమలకు చేరుకున్నానని తెలిపారు. రామ్ చరణ్ సరసన ఆమె నటించిన సరికొత్త తెలుగు చిత్రం 'పెద్ది' జూన్ 04వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సందర్భంగా, సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ ఆమె ఈ ఆధ్యాత్మిక యాత్ర చేపట్టినట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్ ప్రతి ఏటా తన పుట్టినరోజున మరియు తన కొత్త సినిమాలు విడుదలయ్యే ముందు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తోంది.

## ప్రజా అవసరాలను తీర్చేది టిడిపి నే -క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ కుమార్

- చిన్నగొట్టిగల్లు,భాకరాపేటలో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం



చిన్నగొట్టిగల్లు జూన్ 4 మనం న్యూస్:ప్రజలు అవసరాలను తీర్చేది...ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనని క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ అన్నారు. గురువారం క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ కుమార్ ఆధ్వర్యంలో భాకరాపేట, చిన్నగొట్టిగల్లులో ప్రజా మరుగుదొడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ తమ అవసరాలు కోసం చిన్నగొట్టిగల్లు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన మరుగుదొడ్లు లేక ఎక్కడ పడితే అక్కడ ఆరు బయట ప్రాంతాలలో మలవిసర్జన చేస్తున్నారన్నారు. తద్వారా కలుషిత ప్రాంతంగా మారి వ్యాధులు ప్రభలమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే పులివర్తి నానిని కోరినట్లు ఆయన తెలిపారు. అప్పటికప్పుడే మరుగుదొడ్లను మంజూరు చేయడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. భాకరాపేట బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ప్రయాణికులకు అవసరమైన మరుగుదొడ్లను నిర్మించి ప్రజా అవసరాలను తీర్చడం టిడిపికే సాధ్యమన్నారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ప్రజలకు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ రెడ్డి ఏఈ కృష్ణారెడ్డి, ఏవో సతీష్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో "జన విశ్వాస్ - సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు"



శాంతిపురం మండలం జూన్ 4 మనం న్యూస్:చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో "జన విశ్వాస్ - సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆటోరిక్షాలకు ప్రత్యేక యూపీఐఎన్ మరియు క్యూఆర్ కోడ్ కలిగిన స్టిక్కర్లను పంపిణీ చేసి వాహనాలపై అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై ఐ నరేష్ మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సంబంధిత ఆటో, డ్రైవర్ మరియు యజమాని వివరాలు తక్షణమే అధికారులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికుల భద్రత పెరగడంతో పాటు నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందని తెలిపారు. మండలం లో పలు ప్రదేశాలలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి వారికి జరిమాణాలు విధించారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల ప్రాణ రక్షణ పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. నేటి నుండి హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే వారికి రూ 1,035 జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు.

## చాందిని బండ్ల కు అనుమతి తప్పనిసరి.

- కలికిరి సీఐ అనీల్ కుమార్



కలికిరి జూన్ 4 మనం న్యూస్ :కలికిరి మండలంలో 7 వ తేది న జరుగు గుండ్లూరు మూలస్థానమ్మ తిరుణాల మరియు గుట్ట పాలెం పాలేటమ్మ తిరుణాల కు చాందిని బండ్లు కట్టే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలని కలికిరి అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనీల్ కుమార్ సూచించారు. చాందిని బండ్లు కట్టే నిర్వాహకులు ఆధార్ కార్డు తో పాటు ట్రాక్టర్ రికార్డ్స్ మరియు ట్రాక్టర్ డ్రైవర్, డ్రైవింగ్ లైసెన్స్ తో వచ్చి పోలస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. చాందిని బండ్ల ముందర అసభ్యకరమైన డాన్సులు వేయరాదని తెలిపారు. నిభందనలు అతిక్రమించిన నిర్వాహకులపై




## ప్రజలకు నాణ్యమైన మినరల్ నీరు అందిస్తాం

- ఎంపీడీవో ఏపీఆర్ పిఆర్ కుమార్

శాంతిపురం మండలం జూన్ 4 మనం న్యూస్: నికెర గ్రామంలో శుద్ధి చేసిన మినరల్ నీటి వినియోగముపై ప్రజలకు ఎంపీడీవో అవాగాహన కల్పించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు నాణ్యమైన మినరల్ నీరు అందించాలని సదుద్దేశముతో 2018 సం,,రములో మండలము నందు 42 శుద్ధి చేసిన మినరల్ నీటి యూనిట్ ప్లాంట్లను ప్రారంభించారు. ఒక్కొక్క యూనిట్ విలువ 7.00 లక్షల రూ,,లతో మొత్తం 2.94 కోట్ల రూ,,లతో నెలకొల్పారు .కాగా కొన్ని మరమ్మతులకు గురైనాయి. వీటిలో ప్రస్తుతం యూనిట్ 20 ప్లాంట్లను పునరుద్ధరించి. ఈ దిగువ తెలిపిన 21 గ్రామాలలో వినియోగములోకి తీసుకురావడమైనది.ఇంకనూ మిగిలిన యూనిట్ లను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీడీవో తెలిపారు. కేవలం 5/- రూ,,లతో 20 లీటర్ల నీరు అందిస్తామని, ఈ వేసవి కాలములో ప్రజలకు మెరుగైన మినరల్ నీటిని అందిస్తామని తెలిపారు. అనంతరం అబకలదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని అడ్డువంక గ్రామంలో గత కొన్ని రోజులుగా మోటారు రిపేరు కారణముగా త్రాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక నాయకులు మరియు అధికారులతో కలసి బోరు మోటారును పరిశీలించారు. దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ పాడైన బోరు మోటారు స్థానములో నూతన బోరు మోటారు మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి హరీష్ కుమార్, స్థానిక నాయకులు బాబు,వెంకటేశ్ పాల్గొన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

- కుటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్ఆర్సిపి నిరసన



రామకుప్పం జూన్ 4( మనం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గెలిచాడని దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు దినంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది దీనిలో భాగంగా రామకుప్పంలో కూడా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రజలకు చేసిన వెన్నుపోటును వ్యతిరేకిస్తూ నిరసనగా కరపత్రాలను ఆవిష్కరించారు సూపర్ సిక్స్ పేరిట వాగ్దానం చేసి అవి సక్రమంగా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు దాంతోపాటు నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ఎక్కడ ఉపాధి కల్పించాలని డీఎస్సీ లో కూడా జరిగాయని దీన్ని నిలదీస్తే నిరుద్యోగులపై కేసులు పెడతామని అధికారం చలయించడం పద్ధతి కాదని ప్రజాస్వామానికి విఘాతం అని పేర్కొన్నారు ఎన్నికలలో అడ్డదారుల్లో గెలిచినా ప్రభుత్వం ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్నది అన్నారు అసలు పేరుకు మాత్రమే కూటమి అంటున్నారని బిజెపి జనసేన లకు అభివృద్ధి లో భాగస్వామ్యం కల్పించక కేవలం వాగ్దానాలకు మాత్రమే వారిని ఉపయోగించుకుంటూ వారిని కూడా మోసం చేస్తున్నారని రామకుప్పం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ బాబు రెడ్డి కోకన్వీనర్ చంద్ర రెడ్డి జెడ్పిటిసి నితిన్ రెడ్డి ఆరోపించారు ఈ నిరసన కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు సుగుణప్ప మండల యూత్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి నాయకులు ప్రధాన కార్యదర్శిమోహన్ నాయక్ ఇంకా నాయకులు పాల్గొన్నారు కుప్పంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్ష పార్టీలు ఏ కార్యక్రమం చేపట్టాలన్న రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కుప్పంలో మాత్రం ఆక్ట్ 30 అమలుచేయడం ఇది సబబుగా లేదని పేర్కొన్నారు కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనగా తొక్కుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయని సందేహం ఉన్నదని దీనిపై కేంద్ర బలగాలతో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని గవర్నర్ కి రాష్ట్రపతికి వినతి పత్రాలు పంపనున్నట్టు వారు తెలిపారు

## ముస్లిం మైనారిటీల సంక్షేమ సారథి చంద్రబాబు

- నియోజవర్గంలో ముస్లిం మైనార్టీలకు అండగా ఎమ్మెల్యే నల్లారి
- మండల మైనార్టీ అధ్యక్షులు మున్వర్.*



కలికిరి జూన్ 4 మనం న్యూస్ :ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సారథిలా నిలుస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ కలికిరి మండల మైనార్టీ అధ్యక్షుడు మున్వర్ అలి కొనియాడారు.గురువారం కలికిరిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, "గతంలో ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసేవారని. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనారిటీలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేశారని అన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు సబ్సిడీ కల్పించి పవిత్ర యాత్రకు చేయూతనిచ్చారని పేర్కొన్నారు. మసీదుల్లో సేవ చేసే మౌజన్, ముతవల్లిలకు గౌరవ వేతనాలు అందించి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారని అన్నారు."ఇమామ్, మౌజన్‌లకు వేతనాలతో పాటు, దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, షాదీ ముబారక్ వంటి ఎన్నో వినూత్న పథకాలను గతంలో చంద్రబాబు ప్రవేశపెట్టాలని కొనియాడారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి మరిన్ని పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ప్రశంసించారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనలో ముస్లిం మైనారిటీలు ముందుండాలన్నదే టీడీపీ లక్ష్యమని మున్వర్ అలి స్పష్టం చేశారు.పీలేరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఎప్పుడూ అండగా ఉంటారని, నియోజకవర్గ మైనార్టీల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు అందేలా చూసేందుకు ఆయన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందింస్తారని కొనియాడారు. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా కిషోర్ కుమార్ రెడ్డి మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. మైనారిటీల అభివృద్ధికి ఎప్పుడూ పెద్దపీట వేయడం ముస్లీం మైనారిటీ ల పట్ల చంద్రబాబు కు ఉన్న చిత్తశుద్ధి కి నిదర్శనం అన్నారు. ఆయన హయాంలోనే మైనారిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని స్పష్టం చేశారు. అందుకే ముస్లింలంతా టీడీపీకి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి గారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## అభివృద్ధి లేని ప్రభుత్వం దేనికి దేనికి వైసిపి ఇంచార్జ్ విజయ్ ఆనంద్ రెడ్డి


గుడిపాల జూన్ 4 మనం న్యూస్. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ విజయానంద రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అధికార పార్టీ రెండేళ్ల పాలనపై వ్యతిరేకంగా నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ అధికార కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేసిందని రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలతో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటికే రాష్ట్ర ప్రజలలో కూటమిపాలన పట్ల వ్యతిరేకత మొదలైందని రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ పార్టీ విజయ దుందుభి మోగించడం తధ్యమని ఆయన తెలిపారు



## వైసిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ నిరసన కార్యక్రమం

చౌడేపల్లి జూన్ 4 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి లోని బస్టాండ్ లో గల దేవంగత ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు బాబు షూటి మోసం గ్యారంటీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు ప్రసంగిస్తూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత అధికారంలో కి వచ్చినప్పుడు చేసిన వాగ్దానాలను విస్మరించాలన్నారు నిరుద్యోగ భృతి బీసీలకు 50 సంవత్సరాలు దాటిన తర్వాత పింఛన్లు వంటి కార్యక్రమాలు తుంగలో తొక్కరన్నారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీసేయన్నారు మెగా డీఎస్సీ పేరుతో కేవలం 16,000 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి నిరుద్యోగులను దగా చేశారని ఆరోపించారు అనంతరం ప్రభుత్వం అవలంబ...

## రేవంత్ రెడ్డిని కలసిన క్షత్రియులు



చౌడేపల్లి జూన్ 4 మనం న్యూస్: కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి దేశంలోని పలువురు ముఖ్యమంత్రి హాజరయ్యారు ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు దీంతో చౌడేపల్లి పెద్దపంజాణి మండలాలకు చెందిన క్షత్రియ ప్రముఖులు మాదిరాజు సుదర్శన్ రాజు నడింపల్లి పురుషోత్తం రాజు శ్రీనివాసరాజు అదేవిధంగా భోజనాల రెడ్డి ప్రసాదులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ముందు మాదిరాజు సుదర్శన్ రాజు పురుషోత్తమ రాజులు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు ఆయా కార్యక్రమాలు విజయవంతంగా ముగించినందుకుగాను రేవంత్ రెడ్డి క్షత్రియులను అభినందించారు తమకు ఏ కార్యక్రమాన్ని పురమాయించిన సమర్థవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా క్షత్రియులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని క్షత్రియులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇంకా కొలువులు క్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు

## ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాభావన పై శిక్షణ కార్యక్రమం.



పీలేరుజూన్ 4 మనం న్యూస్:రాష్ట్ర విద్యాశాఖ చేపట్టినప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండుతరగతుల అక్షరాస్యత అభివృద్ధికై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకుఆరు రోజులపాటు4 వతేదీనుండి9 వరకుశిక్షణ కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్ కలకడ మండల విద్యాశాఖ అధికారి మునీంద్ర నాయక్,ఇన్చార్జి అధికారి, వాయల్పాడు మండల విద్యాశాఖ అధికారి వెంకటరత్నం, శిక్షణ కేంద్ర పరిశీలకులు కళావతి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పీలేరు కలికిరి, కేవీ పల్లి, వాయల్పాడు, కలకడ మండలాల నుంచి సుమారు 250 మంది ఉపాధ్యాయులు శిక్షణ తీసుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా విజయకుమార్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. పరిశీలకులు విజయకుమార్ మాట్లాడుతూ... ఒకటి రెండు తరగతులకు గణితము తెలుగు ఇంగ్లీషు పాఠ్యాంశాలలో సంసిద్ధతను పెంపొందించడం, ప్రాథమిక అక్షర జ్ఞానం సంఖ్యా జ్ఞానమును పెంపొందించడం కొత్తగా మారిన పాఠ్యపుస్తకాలలోని మార్పులపై అవగాహన పెంచడం గణిత ఆటలు ద్వారా బోధన చేయడం,భాష పై పట్టును సాధించడం మొదలగునవి విద్యార్థులకు అందించడం ద్వారా వారి విద్యా నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని శిక్షణ ద్వారా కొత్త తరహా విద్యాబోధన అందించడం వలన విద్యార్థులలో విషయపరిజ్ఞానం తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి, రిసోర్స్ పర్సన్ లు మునికృష్ణారెడ్డి, చంద్రశేఖర్, అఫ్రోజ్ ఆలి, జీవన కుమార్, అల్తాఫ్హుసేన్, రెడ్డి నాగయ్య, ఆంజనేయులు, శంకరప్ప, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మురాష, ఖాదరవల్లి మరియు సిఆర్పిలు, 5 మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన విశ్వాస్ – సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు" చిత్తూరులో భద్రతా స్టిక్కర్ల పంపిణీ – ట్రాఫిక్ సిఐ నిత్యబాబు

చిత్తూరు జూన్4 మనం న్యూస్:ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత, సాంకేతిక ఆధారిత భద్రతా ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అమలు చేస్తున్న జన విశ్వాస్ – సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు"కార్యక్రమం కింద చిత్తూరు పట్టణములోని ఆటోరిక్షాలకు ప్రత్యేక భద్రతా స్టిక్కర్లను పంపిణీ చేసి వాహనాలపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు అతికించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఆలోచనల మేరకు ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజా రవాణాను మరింత సురక్షితంగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సాంకేతిక విధానం ద్వారా ప్రయాణికుల భద్రత మరింత మెరుగుపడటంతో పాటు, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అనుమానాస్పద కార్యకలాపాల పర్యవేక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రజలకు మరింత విశ్వసనీయమైన, భద్రతాయుతమైన రవాణా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి, ఆటో ప్రయాణాల సమయంలో ఈ వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉన్న భద్రతా సౌకర్యాలను వినియోగించుకోవాలని ఇన్స్పెక్టర్ సూచించారు.